సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం । 2 । మే । 2024 । పేజీలు : 10




## కడియం కావ్య విజయానికి...
## ప్రతి ఒక్కరు అలుపెరగని పోరాటం చేయాలి

అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

వరంగల్ ఎంపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య



2 లో

# కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించింది



- ఆరు గ్యారెంటీల అమలేది
- కాంగ్రెస్‌కు ఓటేస్తే మానుకోట జిల్లా గల్లంతే
- అబద్దాల బిజెపి...పేదల ఖాతాల్లో 15లక్షలు ఏవి
- నరేంద్ర మోడీ గోదావరి ని ఎత్తుకెళ్లేందుకు కుయుక్తులు
- ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణకు అన్యాయం కానివ్వను
- ఎంపీ అభ్యర్థి కవితను భారీ మెజారిటీతో గెల్పించాలి
- మాజీ సీఎం కేసీఆర్



మహబూబాబాద్ ప్రతినిధి, మే1,మేజర్ న్యూస్(సూర్య): కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించిందని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు.పార్లమెంటు ఎన్నికల ప్రచార నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్ర సందర్భంగా మాజి సీఎం కేసీఆర్ మహబూబాబాద్ కు చేరుకున్నారు. మహబూబాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి మలోత్ కవిత విజయాన్ని కాంక్షిస్తూ బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబాబాద్ లోని ఇందిరా గాంధీ సెంటర్‌లో

మిగతా 2లో..

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నాం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

8లో..






## మండలంలో 10 ఫలితాల్లో బాలికల హవా

### అన్ని పాఠశాలల్లోనూ వారిదే పై చేయి

### తగ్గిన బాలుర ఉత్తీర్ణత శాతం

గణపురం మే 01 మేజర్ న్యూస్ సూర్య: మండల వ్యాప్తంగా మంగళవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అన్ని పాఠశాలల్లోనూ బాలికల హవా కొనసాగింది. గత సంవత్సరం నిర్వహించిన పరీక్ష ఫలితాల్లో బాల,బాలికలు పోటాపోటీగా ఉత్తీర్ణత శాతం





సాధించినప్పటికీ ఈసారి పరీక్ష ఫలితాల్లో మాత్రం బాలురు పూర్తిగా వెనుకబడిపోయారు. మండల వ్యాప్తంగా ఉత్తీర్ణత శాతం కూడా తగ్గింది. ఆదర్శ పాఠశాలలో గోవర్ధన పావని 9.5 జిపిఏ, ప్రొబెల్ పాఠశాలలో విద్యార్థిని దుగ్యాల వైష్ణవి 10 జిపిఏ, నేతాజీ పాఠశాలలో బాపని కీర్తి ప్రియా 10 జిపిఏ, ఎంజీఎం పాఠశాలలో సాయి కీర్తన 10 జిపిఏ సాధించారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలలో బాలికలు మంచి ఫలితాలు సాధించడంతో మండల అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



# కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించింది

మొదటి పేజీ తరువాయి..

కార్నర్ మీటింగ్ లో మాజీ సీఎం కేసీఆర్ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కేసీఆర్ బీజేపీ,కాంగ్రెస్ ప్రభుత్వాలపై వాఖ్యలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం , మోసపూరిత హామీలతో గద్దెనెక్కింది.మహిళకు 2500,రైతులకు రైతు బంధు,500,పంట బోనస్,15 వేలు ఇస్తామని పాత పద్ధతిలో కూడా ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు.ఇచ్చిన ఆరు గ్యారంటీ లనుఅమలు చేయకుండా వాయిదా లేస్తూ మభ్యపెడుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోట జిల్లాను ఎత్తివేయాలని చూస్తుంది. కాంగ్రెస్ కు ఓటేస్తే మానుకోట జిల్లా గల్లంతే నని అన్నారు.నరేంద్రమోడీ నల్లధనాన్ని వెలికితీసి పేదప్రజల ఖాతాల్లో 15లక్షల రూపాయలు వేస్తామనిచెప్పి మోసం చేసిందని ఆయన అన్నారు.గోదావరినది నరేంద్ర మోడీ ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు కుయుక్తులు చేస్తున్నారని ఆయన అన్నారు. మహబూబాబాద్ బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి మలోత్ కవిత ను భారీ మెజారిటీతో గెల్పించాలన్నారు.45 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఇంత ఆవేశంతో వచ్చిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పైన వ్యతిరేకత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణకు అన్యాయం జరగనివ్వనని



మాజీ సిఎం కెసిఆర్ అన్నారు.



### కేసీఆర్‌కు ఈసీ భయం:

సమయం లేదంటూ ఎన్నికల కమిషన్ ఆప్ ఇండియా తనపై ఆంక్షలు విధించిందని పదినిమిషాల్లోనే తన ప్రసంగం ముగించారు.ఈ సీ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని,తనపై ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అడ్డగోలుగా మాట్లాడిన చర్యలు తీసుకోలేదని అన్నారు. ఎన్నో డక్కాముక్కలు తిన్న ఉద్యమ నేత కెసిఆర్ కు ఈసీ భయం పట్టుకుంది.ఈసీ ఆదేశానుసారం ప్రచార సమయం 8గంటలవరకుముగించుకుని మరో 48 గంటల వరకు ప్రచార నిషేధాన్ని విధించింది.తనపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటదనే మండుటెండలోఉదయం నుంచి వేచి ఉన్న ప్రజలకు నిరుత్సాహమే మిగిలింది.ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్,తక్కెళ్ల పల్లి రవీందర్ రావు,వద్దిరాజు రవి చంద్ర,ఎంపీ అభ్యర్థి మలోత్ కవిత,మాజీ ఎమ్మెల్యే లు శంకర్ నాయక్, రెడ్యానాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి,హరిప్రియ నాయక్, బడే నాగ జ్యోతి,రేగా కాంతారావు,జిల్లా బీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కడియం కావ్యను అధిక మెజారిటితో గెలిపించాలి



పరకాల, మే 01, మేజర్ న్యూస్: కడియం కావ్యను భారీ మెజార్టితో గెలిపించాలని ఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ పిలుపు నిచ్చారు. బుధవారం పరకాల పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే మాదిగ, మాదిగ ఉప కులాలకు వారందరం కలిపి ఐక్యంగా వర్గీకరణ కోసము పోరాటం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వరంగల్జిల్లా కన్వీనర్ నమిండ్ల క్లేమెంట్ , వక్కలం కుమార్, ల్యాదల్ల అనందం, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరూరిని భారీ మెజార్టితో గెలిపించాలి

### ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్



పరకాల, మే 01, మేజర్ న్యూస్ : బిజేపి బలపరిచినన ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్ కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి ఆరూరి రమేష్‌ను భారీ మెజార్టితో గెలిపించాలని ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ పిలుపు నిచ్చారు. బుధవారం పరకాల మండలం పైడిపల్లి , నాగారం గ్రామాలలో మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎంఆర్పి ఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బిజేపి బలపరిచిన ఎంపి అభ్యర్థి అరూరి రమేష్‌ను గెలిపించా లంటూ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకు శంకర్ మాట్లాడారు. కార్యక్రమంలో బొచ్చు ప్రశాంత్, పెళ్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం కావ్య విజయానికి...

# ప్రతి ఒక్కరు అలుపెరగని పోరాటం చేయాలి



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 01, మేజర్ న్యూస్: కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య విజయానికి ప్రతి ఒక్కరు అలుపెరగని పోరాటం చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపు నిచ్చారు. బుధవారం వరంగల్ ఓసిటిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను మంత్రి సురేఖ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ బీఆర్ఎస్, బిజేపి పాలనలో ఇటు రాష్ట్రం అటు దేశంలో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రజలు దృష్టికి తీసుకుపోయి కడియం కావ్యకు మద్దతును కూడగట్టాలని మంత్రి కార్యకర్త లకు సూచించారు. కాంగ్రెస్ పార్టికి ప్రజల మద్దతు ఉన్నదని, కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి విజయానికి ఒక్క అడుగు దూరంలో ఉన్న కడియం కావ్యను విజయ తీరాలకు చేర్చాలని మంత్రి సురేఖ పిలుపు నిచ్చారు.

### ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: డాక్టర్ కడియం కావ్య

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని వరంగల్ పార్లమెం ట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య అన్నారు. సమావేశం లో పాల్గొన్న డాక్టర్ కావ్య మాట్లాడుతూ మతతత్వ పార్టీల మాటలు నమ్మద్దు, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాల న్నారు. అనంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని పలువురు నాయకులు మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కొండా సురేఖ , వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య కండువాలు కప్పి పార్టిలోకి అహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



# 138వ మేడే దినోత్సవ సంబరాలు

## సీపీయం పార్టీ నాయకులు ముంజల సాయిలు

ఖానాపూర్ మే 01, సూర్య న్యూస్ : మేడే దినోత్సవం సందర్భంగాసిపిఎం పార్టీ మండలం నాయకులు ముంజల సాయిలు మాట్లాడుతూ ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాలతో పాటు అశోక్ నగర్ లో మేడే కార్మికుల దినోత్సవం జరుపుకున్నారు. ప్రతి ఏడాదిమే1వ తేదీన అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. దీనికి ప్రధాన కారణం ఏమిటంటే. ఇదే రోజున కార్మికులు వారి హక్కులు గుర్తు చేసుకుంటారు. అలాగే సమాజానికి





వారు చేసిన సేవలను గుర్తించి ఈరోజున కొందరిని సన్మానించడం జరుగుతుంది అని ఘనంగా 138 వ అంతర్జాతీయ కార్మికులు దినోత్సవం మేడే గా జరుపుకుంటారని అలాగే జెండా ఎగురా వేసి స్వీట్స్ పంచుతారు అని సిపిఎం పార్టీ మండలం నాయకులు ముంజల సాయిలు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ముంజల రమేష్, మన్నూరి సుధాకర్, పోలు శ్రీను గోగు రాంబాబు, మొద్దు సాంబయ్య ,స్టాలిన్, రాజు , సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ ర్యాంకర్‌ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



గీసుగొండ మే1 (మేజర్ న్యూస్ సూర్య) సివిల్స్ లో 568 వ ర్యాంక్ సాధించి ఐపీఎస్ కి సెలెక్ట్ అయిన గీసుగొండ మండలం అనోతారం గ్రామానికి చెందిన సయింపు కిరణ్ ను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వీరగాని రాజ్ కుమార్,జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు,చింతం సదానందం,ముంత రాజయ్య, డోలే చిన్ని,గోనే మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు

## వడదెబ్బతో జర జాగ్రత్త

## వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే

## డా.బి.మోహన్ నాయక్...పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్

కేసముద్రం, మే 1 ,మేజర్ న్యూస్ (సూర్య):వడదెబ్బ వల్ల మన శరీర ఉష్ణోగ్రత నియంత్రించే వ్యవస్థ దెబ్బతింటుంది.దానివల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగిపోతుంది.కాసేపు ఏదైనా పని ఉండి ఈ ఎండలో బయటికి వెళ్లొస్తే నీరసంగా, బలహీనంగా అనిపిస్తోంది.అలాంటిది రోజు మొత్తం ఎండలోనే ఎక్కువసేపు పని చేయాల్సిన ఉద్యోగాలు కొన్ని ఉంటాయి.ఆటగాళ్లు, కార్మికులు, బయట విధులు నిర్వహించే పోలీసులకు ఈ ప్రమాదం ఇంకాస్త ఎక్కువగా ఉంటుంది.వీళ్లు తప్పకుండా ఎండబారి నుంచి రక్షించుకోడానికి జాగ్రత్తలు తీసుకోవాలి. అధిక ఉష్ణోగ్రతలో పనిచేస్తున్నప్పుడు చెమట బయటకు పంపి మన శరీరం ఉష్ణోగ్రతను నియంత్రించడానికి ప్రయత్నిస్తుంది.చెమట ఆవిరైనప్పుడు కాస్త చల్లగా అనిపిస్తుంది. కానీ శారీరక శ్రమ ఎక్కువగా చేసే వాళ్లలో శరీర ఉష్ణోగ్రత ఎక్కువుంటుంది. దాని వల్ల ఎక్కువ చెమట వస్తుంది. ఎక్కువ సమయం ఇలాగే ఉండే డీ హైడ్రేషన్ సమస్య వచ్చి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని,చిన్న పిల్లలను బయటికి పంపకుండా తల్లి తండ్రులు చూసుకోవాలని కేసముద్రం మండల కేంద్రానికి చెందిన పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ డా.మోహన్ నాయక్ తెలిపారు.

వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు..

1.నీళ్లు ఎక్కువగా తాగాలి. 2.బయట పనిచేసేవాళ్లు జ్యూసులు, కొబ్బరినీళ్లు, చల్లటి నీళ్లు తరచూ తీసుకుంటుండాలి.



3 ముదురు రంగు బట్టలు వేడిని గ్రహిస్తాయి.అందుకే లేత రంగులో, వదులుగా ఉండే బట్టలు వేసుకోండి.

4.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయట తిరగకండి.

5.ఆల్కహాల్ తాగడం మానేయాలి. దీనివల్ల శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉండదు.

6.మధ్యాహ్న సమయంలో వ్యాయామాలు చేయకూడదు. ఉదయం, సాయంకాలంలోనే శారీరక కసరత్తులు చేయాలి.

వడదెబ్బ తగిలిన వ్యక్తిని ఎలా చూసుకోవాలి?..

1.ఆసుపత్రికి తీసుకెళ్లేంత వరకు వడదెబ్బ తగిలిన వ్యక్తి గురించి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటంటే..

1.ముందుగా చల్లని నీడ ఉన్న ప్రదేశంలోకి వాళ్లని తీసుకెళ్లి పడుకోబెట్టండి.

2.తడి గుడ్డతో ఒళ్లు తుడవండి దాని వల్ల ఉష్ణోగ్రత తగ్గుతుంది. లేదంటే శరీరం మొత్తం గాలి తగిలేలా చూడండి.

3.వీలుంటే స్విమ్మింగ్ పూల్ లేదా బాత్ టబ్ లో తల తప్ప శరీరం మొత్తం మునిగేలా పడుకోబెట్టండి.

4.గోరు వెచ్చని నీళ్లని తల మీద పోయాలి.

5.ఉప్పు,ఓఆర్ఎస్ ,కలిపిన నీళ్లు ఇవ్వాలి.

6.వీలైనంత వరకు అందుబాటులో ఉన్న హాస్పిటల్ కి తీసుకెళ్లాలి. డా.బి.మోహన్ నాయక్ పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్శ్రీ వేంకటేశ్వర హాస్పిటల్ కేసముద్రం.

# తొర్రూర్ ఆర్టీసీ డిపో ముందు ఏఐటియుసి ఎర్రజెండా రెపరెపలు

## జెండా ఆవిష్కరించిన. యాదగిరి

## అతిథులుగా ఎం. కె .రావు ., గూడెల్లి దేవేందర్



తొర్రూర్ మే ఒకటి మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ ఆర్టీసీ డిపో దగ్గర భారత కమ్యూనిస్టు పార్టీ ఏఐటియుసి కార్మిక విభాగం.లో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో 138వ మే డే సందర్భంగా తొర్రూర్ డిపోలో జెండా ఆవిష్కరణ ఆర్టీసీ ఎంప్లాయ్ యాదగిరి చేసినారు. ఇట్టి కార్యక్రమంలో ఎంకే రావు, శ్రీనివాస్ ఉపేందర్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.. మే డే కార్మిక కర్షక రైతు లు జరుపుకునే పండుగ మేడే. మే డే అంటే పని చేసే వారి రోజు కు గుర్తింపు తెచ్చిన రోజు అని అన్నారు. యాజమాన్యాల నుండి పనిచేసే వారికి ఒక హక్కు కల్పించడానికి సమూహం ఉండాలని దానికి కార్మిక సంఘం అని, కార్మిక సంఘాలలో ఎన్ని ఉన్న ఎర్రజెండాలలో ఎన్ని గ్రూపులు ఉన్నా అన్ని యాజమాన్యాల నుండి పనిచేసే కార్మికునికి కష్టనష్టాలను ఆదుకునే సంఘం నే కార్మిక సంఘం అలాంటి కార్మిక సంఘం సిపిఐ అనుబంధ సంఘంగా ఏఐటియుసి ఆవిర్భవించిందని. ఆర్టీసీ ప్రభుత్వ రంగ సంస్థ అయిన దానిలో కార్మికులకు అండదండగా ఉండేది ఏ.ఐ.టీ.యు.సీ అని వక్తలు తెలిపినారు.

# తొర్రూర్ సివిల్ సప్లై కార్మికుల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

## జెండా ఆవిష్కరించిన సిపిఐ

## రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర. విశ్వేశ్వరరావు

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వామా బిక్షపతి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఘనపురం లక్ష్మణ్

తొర్రూర్ మే ఒకటి మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని సివిల్ సప్లై కార్మికుల ఆధ్వర్యంలో 138వ మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు. మేడే ఉత్సవాల సందర్భంగా ఏ.ఐ.టి.యు.సి. జెండా సిపిఐ రాష్ట్ర కమిటీ కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు జెండాను ఆవిష్కరణ చేసినారు. జెండా ఆవిష్కరణ అనంతరం తమ్మెర.. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ సిపిఐ అనుబంధ కార్మిక సంఘం ఏఐటియుసి కార్మిక కర్షక రైతు సమస్యల . పోరాటం కోసం వారి హక్కుల పరిరక్షణ కొరకు ఎప్పుడు ముందుండి పోరాడుతుందని తెలిపినారు. ప్రభుత్వ రంగ సంస్థలో గాని ప్రైవేట్ రంగ సంస్థలో కాని కార్మికుల ఐక్యత కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ దాని అనుబంధ సంఘాలు ప్రజల హృదయాలలో ఎర్రజెండా రెపరెపలు



అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివి అని ఉన్నారు. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఏ.ఐ.టి.యు.సి .అధ్యక్షులు వామా ..బిక్షపతి మండల సహాయ కార్యదర్శి బందు. మహేందర్ ,వెలిశాల. ప్రభాకర్, సైదులు ,మరియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఘనపురం. లక్ష్మణ్ సిపిఐ మండల నాయకులు కోటగిరి .ఏకాంతం, తదితర నాయకులు కార్మికులు అందరూ పాల్గొని మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.

# కవులపై దాడి చేసిన ఏబీవీపీ కార్యకర్తలపై చర్య తీసుకోవాలి

## తెలంగాణ మాల పోరాట సమితి

## రాష్ట్ర అధ్యక్షులు తుప్పురి రంజిత్ కుమార్



గీసుగొండ మే1 మేజర్ న్యూస్ సూర్య , కాకతీయ విశ్వవిద్యాలయంలో సెక్యులర్ రైటర్స్ ఫోరం సమూహ ఆధ్వర్యంలో లౌకిక తత్వం – సాహిత్యం అనే అంశంపై నిర్వహించిన సదస్సులో కవులు ,రచయితలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కవులు, రచయితలపై ఏబీవీపీ కార్యకర్తలు దాడి చేయడంతో పాటు బ్యానర్లు ధ్వంసం చేసారని ఆరోపించారు. సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన రచయిత పసునూరి రవీందర్ ,నరేష్ కుమార్, మెర్సీ మార్గరెట్ తదితరులను ఏబీవీపీ కార్యకర్తలు అసభ్య పదజాలంతో దూషిస్తూ వారిపై దాడికి పాల్పడినట్లు తెలిపోయారు. చర్య అని ఉన్నారు ఇలాంటి ఘటనలు పునర్గం కాకుండా అధికారులు చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు తెలంగాణ మాల పోరాట సమితి ఖండించింది

# నిరంతరంశ్రమించే కార్మికులకు న్యాయంచేకూరాలి




## టిఆర్‌సిపిటియు అధ్యక్షులు ఉపేందర్ గౌడ్

## ఘనంగా 138వమే డే దినోత్సవవేడుకలు

నెల్లికుదురు మే1 మేజర్ న్యూస్(సూర్య) నిరంతరం శ్రమించే కార్మికులకు న్యాయం చేకూరాలనిటి ఆర్ సి పి టి యు క్యాబ్ అధ్యక్షులు ఉపేందర్ గౌడ్ అన్నారు.బుధవారంమండల కేంద్రంలో కార్ డ్రైవింగ్ యూనియన్ ఆధ్వర్యంలో 138వమేడే దినోత్సవవేడుకలలో భాగంగా అరుణ పతాకాన్ని ఎగరవేసి ఉత్స వాలు జరుపుకున్నారు.అనంతరంఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ 1986సంవత్స రంలో అమెరికా దేశంలోనే చికాగో నగరంలోఅధిక పనిభారానికి వ్యతిరేకంగా వెట్టిచాకిరిని ఎదుర్కొంటూ పోరాటంప్రారంభించిన క్రమంలో పోలీసులకాల్పు ల్లోకార్మిక నాయకత్వం చనిపోవడంతో ఆ అమరవీరుల నెత్తురు సాక్షిగా మే ఒకటవ తారీఖున మే డే నినిర్వహించాలని ప్రపంచ కార్మికులుపిలుపునిచ్చారని అన్నారు.మే డే స్ఫూర్తితోదేశంలో కార్మిక వర్గం8 గంటల పని హక్కులను హరి స్తున్నమోడీ ఫాసిస్ట్ పాలననుతిప్పి కొట్టాలని,మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిమనం సాధించుకున్న 44మోడీ ప్రభుత్వం కార్పొరేట్శక్తులకు అనుకూలం గానాలుగు కోడ్స్ గా చేసి కార్మికవర్గానికిఏటువంటిలేకుండా చేస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం మధ్యతరగతివారిపైపేద రైతాంగం పై అధికమోపుతుందని అన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలలోరైతాంగం ప్రజాస్వామ్యం సామ్యవా



దులుబిజెపిని ఓడించాలని అన్నారు.ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి నరేడ్ల ప్రవీణ్,కోశాధికారిగుండెబోయినఅశోక్ యాదవ్,వెనం క్రాంతి రెడ్డి,సింగరం నాగేంద్రప్రసాద్, వెంకన్న, ఆకుల ప్రభాకర్, తోటనాగరాజు, తోటనవీన్,గంధం గోపి,గుండ్లపల్లి శ్రీను,ఎండి అబ్దుల్లా,పుల్లయ్య,తోట శ్రీను,పాల బిందెల మహేష్,మహమ్మద్,సునీల్,తదితరులు ఉన్నారు.



## బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా

# ఇంటింట ఎన్నికల ప్రచారం

కేసముద్రం,మే 1, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, టౌన్ అధ్యక్షులు రావుల మురళి, డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం కేసముద్రం స్టేషన్ లో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరుస్తు న్న ఆరు గ్యారెంటీ పథకాలను ఓటర్లకు వివరిస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కాగా బలరాం నాయక్ భారీ మెజారిటీతో గెలువాలని కోరుతూ తొలుత స్థానిక శ్రీ భక్త అభయాంజనేయ స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తేరాల వీరభద్రం,ఓలం రమేష్, చిదురాల వసంతరావు, చిలువేరు సమ్మయ్య గౌడ్, మహమ్మద్ అయూబ్ ఖాన్,ఎండి తాజుద్దీన్, మహమ్మద్ నవాజ్ అహ్మద్,బనిశెట్టి వెంకటేష్, తరాల సుధాకర్, సామల నర్సయ్య, వెలిశాల కమల్, ఎండి రషీద్ ఖాన్,ఆగె చిన్న వెంకన్న,ఎలేందర్,బోడ విక్కీ,జల్లంపల్లి శ్రీను, మాడిశెట్టి మల్లేష్, ఉప్పునూతల శ్రీనివాస్, గుండె రామచంద్రు తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గీసుగొండలో ఘనంగా మేడే ఉత్సవాలు

## పలు గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు



గీసుగొండ మే 1 మేజర్ న్యూస్ సూర్య , మండలంలో మేడే వేడుకలు సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొమ్మాల, అనంతారం ,విశ్వనాధపురం, మచ్చాపురం ,ధర్మారం ,మొగిలిచర్ల గీసుకొండ ,మనుగొండ ,గ్రామాల్లో సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల నాయకులు తోకటి బ్రహ్మచారి మాట్లాడు తూ అమెరికాలోని చికాగో నగరంలో పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కార్మికుల వెట్టిచాకరికి వ్యతిరేకంగా 8 గంటలు పని హక్కు కోసం అనేకమంది పోరాటం పోరాటం చేశారని 1886 సంవత్సరంలో కార్మికులు విజయం సాధించారని అన్నారు హక్కుల కోసం పోరాడిన చాలామంది కార్మికులను ప్రభుత్వం ఉరితీసిందని ఆవేదన వ్యక్తం చేశారు వేలాది మందిని జైల్లో పెట్టిందని పోలీస్ కాల్పుల్లో చాలామందిని కాల్చాలని అన్నారు బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రజా స్వామ్యం లేకుండా చేస్తుందని ప్రజా వ్యతిరేక పాలన కొనసాగి స్తుందని మండిపడ్డారు.ఈ సందర్భంగా ఎంపీ అబ్యర్థి కడియం ఇండి యా కూటమికి అభ్యర్థిగా ఉన్న వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో చల్ల మల్లయ్య జక్కుల వెంకన్న ,కొమ్మాలు, తిరుపతి, ధూపాకి రాజు, రమేష్ ,కుమార స్వామి,శ్రీనివాస్ ,రాజమౌళి , మల్లికార్జున్ ,మొగిలి పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ సీతారాం నాయక్ గెలుపు కోసం బిజెపి శ్రేణుల విస్తృత ప్రచారం

కేసముద్రం, మే 1 ,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ గెలుపు కోసం పార్టీ మండల అధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు మండలంలో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ మండల అధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి బిజెపి నాయకులతో కలిసి బుధవారం కేసముద్రం విలేజ్ లో ఉపాధి హామీ పనులను పర్యవేక్షించి ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలను ఉపాధి హామీ కూలీలకు వివరించి, త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బిజెపి ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నరేంద్ర మోడీ మరోసారి ప్రధానమంత్రి అయితేనే భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, బడుగు, బలహీన, నిరుపేద వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు విరజిమ్ముతాయని తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఉపాధి హామీ కూలీలకు చల్లటి మజ్జిగను అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గాంతి వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రడం వెంకన్న, జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి, బూత్ ఇంచార్జ్ ఉప్పునూతల రమేష్, వెలుపల ఐలయ్య, ఆకుతోట శివ, బొల్లోజు వీరాచారి, మంగిశెట్టి నాగయ్య, పోలేపల్లి సంపత్ రెడ్డి, బెజ్జం సురేష్, వల్లందాస్ నగేష్ తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ

వెంకటాపురం నూగూరు మే 1 మేజర్ న్యూస్ సూర్య: తెగిపడ్డ ఆ శిరస్సు చెప్పిన రహస్యం మే డే అని సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు అన్నారు. బుధవారం 138వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించుకొంటున్న వెంకటాపురం మండలంలో గెస్ట్ హౌస్ ముందు సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు ఆవిష్కరించారు జిసిసి సివిల్ సప్లై కార్మికులు మెకానిక్ వర్కర్స్ ఎంపీడీఓ కార్యాలయం ముందు సర్వేశ్వర్ రావు ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మికులు మార్కెట్ ఆవరణలో పోలం కొండయ్య సూరవిడు పంచాయతీ లో సంద్రుగొండ రమేశ్ మే డే ను పురస్కరించుకుని జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ. ఎనిమిది గంటల పని దినం కోసం లక్షలాది కార్మికులు రక్తం చిందించిన రోజు, నెత్తుటి జెండాలు ఎగిసిన రోజు, అటువంటి ముఖ్యమైన రోజు ఇప్పుడు మసకబారుతోంది అన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ ములుగుజిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు ఏఐటీయూసీ నుంచి కట్ల రాజు సంఖ్య ఆదినారాయణ పొలంకొండయ్య కె .శ్రీకాంత్ బొల్లే నరసింహారావు పల్లె సునీల్ సర్వేశ్వరవు తదితర అన్ని సంగాలకార్మికులు పాల్గొన్నారు



# ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత



### 5కె రన్ ను విజయవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా

భూపాలపల్లి రూరల్ మే 1 మేజర్ న్యూస్ సూర్య: ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు ఓటు వేయడం తమ బాధ్యత అని జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా అన్నారు. ఐ ఓట్ ఫర్ షూర్ (నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను) అనే థీమ్తో మే 3వ తేదీన నిర్వహించనున్న 5కె రన్ కు అధికారులు, అనధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. 3వ తేదీన నిర్వహించనున్న 5కె రన్ పై బుధవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. లోక్సభ ఎన్నికలు నిర్వహణలో భాగంగా ఓటు యొక్క ప్రాధాన్యత, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పన కొరకు నియోజకవర్గ పరిధిలో 5కె రన్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మే 3వ తేదీ శుక్రవారం ఉదయం 6 గంటలకు జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ క్రీడా ప్రాంగణం నుండి ప్రొఫెసర్ జయశంకర్ సర్కిల్ వరకు 5 కె రన్ నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు అధికసంఖ్యలో ఉదయం 5.45 గంటలకు అందరూ క్రీడా ప్రాంగణానికి చేరుకుని దిగ్విజయం చేయాలని ఆయన సూచించారు.

## మంత్రి కొండ సురేఖకు

## కాంగ్రెస్ నాయకుల మేడే అభినందనలు



వరంగల్ లీగల్ మే 1: మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యాటక, దేవాదాయ శాఖమాత్యులు కొండా సురేఖను వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకులు శామంతుల శ్రీనివాస్ మే డే సందర్భంగా బుధవారం మంత్రి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో బడుగు బలహీనవర్గాల ఆశజ్యోతి, పేదల పెన్నిధి, కార్మిక కర్షకులకు అండ కొండా సురేఖ మురళీధర్ రావు అని కార్మికులకు, పేదలకు న్యాయం చేసేది కొండా దంపతులు మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమం లో 34డివిజన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో

## ఘనంగా మే డే ఉత్సవం




భూపాలపల్లి రూరల్ మే 1 మేజర్ న్యూస్ సూర్య: నిర్దిష్టమైన పనిగంటలు అనేవి ఏమి లేకుండా రాత్రనక, పగలనక, వాన, ఎండా , చలి అనే తేడాలు లేకుండా నిరంతరం దేశం యొక్క ఆర్థిక వ్యవస్థను భుజాలపై మోసేవారే కార్మికులని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జంగేడు గ్రామంలో మే డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మిక చట్టాల యొక్క ఫలాలను ప్రతి ఒక్కరికి అందే లాగా చూడాలన్నారు. జిల్లాలో ఉన్నటువంటి కార్మికులకు ఎటువంటి న్యాయ సహాయం కావాలన్నా కూడా న్యాయసేవాధికార సంస్థ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు కొండముచ్చుల రఘు, జంగా కృష్ణమూర్తి, పొక్కూరి రమేష్, కొత్తపెల్లి కుమార్, జంగం కుమార్, గూడెపు కార్తీక్, నిమ్మల శంకర్, గూడెపు రాజయ్య, మోర్పూరి ఓదెలు, గూడెపు శివరాజ్, తులాల శ్రీనివాస్, దుర్గం కృష్ణస్వామి, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాబు వైద్య ఖర్చుల

## నిమిత్తం ఆర్థిక సహాయం

కన్నాయిగూడెం,మే 01(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామంకు చెందిన కర్నె స్వామి కుమారుడు 4నెలల బాలుడు మెదడు వాపుతో బాధపడుతూ ఎంజీఎం హాస్పిటల్ గత వారం రోజుల క్రితం అడ్మిట్ అయ్యారు. స్వామిది కూలీ చేసుకునే బ్రతికే కుటుంబం కావడంతో ఎవరైనా సహాయం చేసి తన నాలుగు నెలల బాబును కాపాడగలరని వేడుకొగా ముప్పనపల్లి సహాయ నిధి టీం ద్వారా డబ్బులు జమ చేసి ఈరోజు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించి 17వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సహాయ నిధి సభ్యులు సుగ్గుల సంజీవ్,గాయం రాజబాబు, గుంట మధు తదితరులు పాల్గొన్నారు.

### బలరాం నాయక్ గెలుపు కోరుతూ

## ఇంటింటి ప్రచారం

కురవి మే 1 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోరుతూ కురవి టౌన్ కాంగ్రెస్ శ్రేణులు సోమ్లా తండా నుండి గుడి సెంటర్ గ్రామపంచాయతీ వరకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు .కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేంద్ర కుమార్ జిల్లా నాయకులు ఎర్ర నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ తుకారాం నాయక్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కామిండ్ల వీరన్న కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షులు బెడద విశ్వనాథం మాజీ వార్డు సభ్యులు సభ్యులు వ్యాయామ ఉపాధ్యాయులు బత్తిని సత్తయ్య మాజీ చైర్మన్ మిరియాల దైద భద్రయ్య బుక్క మఠం నాగరాజు కత్తి వెంకన్న కామిండ్ల ఆనందం దైద వీరయ్య బూర్గుల కృష్ణ చిన్నం శీను భానోత్ లక్ష్మణ్ నాయక్ గాజుల వీరన్న, రామకృష్ణ కొనతం వీరన్న కానిగంటి వీరన్న పాల్గొన్నారు.



## ఘనంగా మే డే వేడుకలు



కేసముద్రం,మే 1,మేజర్ న్యూస్ (సూర్య): మే డే పురస్కరించుకొని బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ సెంటర్ లో ఏఐసీటియు కార్మిక సంఘం జెండాను హమాలీ సంఘం నాయకులు సముద్రాల మల్లయ్య,రాణి రుద్రమ మినీ గూడ్స్ యూనియన్ అధ్యక్షులు బండి సంతోష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అక్కడి కార్మికులను ఉద్దేశించి ఏఐసీటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న మాట్లాడుతూ..1886వ సంవత్సరంలో చికాగో నగరంలో 19గంటల పని విధానమును తగ్గించాలని పోరాడుతుండగా ఆనాడు పోలీసులు కాల్పులు జరపగా రక్తం ఏరులై పారుతుండగా ఆ రక్తపు మడుగులో నుండి ఒక వ్యక్తి తన చొక్కాను అందులో ముంచి పైకి లేపడం జరిగిందని అదే ఎర్ర జెండా అని ఆయన అన్నారు.ఎంసిపిఐయు పార్టీ కేసముద్రం మండల కార్యదర్శి ఎస్కే సలీం మాట్లాడుతూ.. ఆనాటి పోరాట ఫలితమే కార్మిక చట్టాలని కార్మికులందరూ ఐక్యంగా హక్కుల కొరకు పోరాడాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో హమాలీ, కూలీ, బండి హమాలీ, మినీ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్,రాణి రుద్రమ మినీ గూడ్స్ యూనియన్, యార్డ్ క్లీనింగ్ వర్కర్స్ నాయకులు వేల్పుల వెంకన్న, కర్ణాకర్, సురేష్, జి లక్ష్మణ్,ఏ లక్ష్మణ్,పయ్యావుల వెంకన్న,బీల్యా నాయక్, ఆది లక్ష్మణ్, సామ శ్రీనివాస్ రెడ్డి, సామ వెంకన్న, కిషన్ నాయక్, కనుకుల రాంబాబు, యాకన్న,యాకూబ్, శ్రీనివాస్,అజ్మీర రమేష్ కొడారి సాగర్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 10 ఫలితాల్లో

## ఆర్డిఎఫ్ కల్లెడ విద్యార్థుల ప్రభంజనం





పర్వతగిరి (మే 1) సూర్య న్యూస్: విడుదలైన 10 ఫలితాల్లో ఆర్ డి ఎఫ్ కల్లెడ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో విజయభేరి మోగించారు. 34 మంది విద్యార్థులతో 100% ఉత్తీర్ణత సాధించారు. వారిలో ఎస్. రాజేష్ 10/10 తో మండలంలో మొదటి ర్యాంకు సాధించి సరికొత్త చరిత్ర సృష్టించారు. ఇంకా మరెంతో మంది విద్యార్థులు అత్యుత్తమ గ్రేడ్ పాయింట్స్ తో సత్తా చాటారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ అశోక చారి , ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాస్ , ఉప ప్రధానోపాధ్యాయులు మహేందర్ , తల్లిదం డ్రులు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించింది.



# సీపీఎం, సీఐటీయు ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



కేసముద్రం, మే 1, మేజర్ న్యూస్ (సూర్య): సీపీఎం, సీఐటియు ఆధ్వర్యంలో 138వ,మే డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద సిపిఎం పార్టీ మండల నాయకురాలు వేల్పుగొండ సావిత్ర సిపిఎం పార్టీ జెండాను ఆవిష్కరించగా,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ముల్కామురళి సిఐటియు జెండా ఆవిష్కరించారు. అంబేద్కర్ సెంటర్లో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజపా డుగు శ్రీను సిఐటియు జెండాను, మార్కెట్ సెంటర్ లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మొడెం వెంకటేశ్వర్లు సిపిఎం పార్టీ జెండాను,సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సబ్ స్టేషన్ తండాలో సిపిఎం పార్టీ జెండాను, రైతు సంఘం జెండాను రైతు సంఘం నాయకులు బొబ్బల యాకుబ్ రెడ్డి,సబ్ స్టేషన్ తండాలో సిపిఎం పార్టీ జెండాను గుగులోతు కేశ్య నాయక్,తాళ్లపూస పెళ్లి గ్రామంలో అంబేద్కర్ నగర్లో సిపిఎం పార్టీ జెండాను,అదేవిధంగా వ్యవసాయ కార్మిక సంఘం, జెండాను మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న ఆవిష్కరించారు.కల్వల గ్రామంలో సిపిఎం పార్టీ జెండాను మోడెం వెంకటేశ్వర్లు, ఇంటికన్నె గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి కదిరి రాజు పార్టీ జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మార్తినేని పాపారావు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం,ముల్కా వెంకన్న, సోమారపు ఎల్లయ్య, తెలంగాణ అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్మికులు ఎండి సలీమా, ఎం.రజిని, లలిత, నాగేంద్ర, హమాలీ కార్మికులు గద్దల జేమిస్, రాపాక కనకయ్య, గ్రామ పంచాయతీ వర్కర్స్ జాటోత్ మంగిలాల్, కొమ్ము భాస్కర్, ఏసు, సంజీవ,సౌందర్య,శ్రావణ్ , వల్లందాస్ అనిల్,అశోక్ , సందీప్,జాన్సన్, ప్రమోద్ , శివ, అలివేల, లింగమ్మ , జయంత,సూరమ్మ, జ్యోతి, నాగన్న, ఉప్పలయ్య, పాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు....




భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో బుధవారం 138వ, మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిట్ట గడపల వెంకన్న హమాలీ కార్మికుల జెండా ఆవిష్కరించారు. మీరు డ్రైవర్ యూనియన్ జెండాను అధ్యక్షులు రావాడ శ్రీను ఆవిష్కరించారు. అనంతరం ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి శివా రపు శ్రీధర్ అధ్యక్షతన ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 138 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగోలో మార్కెట్ కార్మికులు ఎనిమిది గంటల పనిదినాలపై చేసిన పోరాట ఫలితంగానే హక్కుల రోజుగా మేడే సాధించుకున్నామని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాదం, హిందూ రాజ్య స్థాపన పేరుతో ప్రజల హక్కులను కాలరాస్తుందని, కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, బట్టు నాగేశ్వర రావు, కొట్టం అంజయ్య, ఎండి మదార్, బెజ్జంకి బ్రహ్మాచారి,బొమ్మగాని వెంకన్న, బట్ట మేకల రాజు, బండి రాజు,ఎస్ కే జిలాని, మేకల రాజు, తురక రాధాక్క,జాటోత్ మంజుల, ఏమి, అందే నీల,రజిత, ఈరమ్మ,సాంబ లక్ష్మి, సమ్మక్క, దండు ఎలిశమ్మ, నాగులపాటి లలిత, ఉప్పక్క,చందన్ కుమార్ యాదవ్, జోగేంద్ర యాదవ్, సోహన్ యాదవ్, హరిలాల్ యాదవ్,సింగని రవి, పద్మ, రజిత, తార, నీలమ్మ, బుజ్జీ,రావాడ శీను,షేక్ రహమన్ , షేక్ పాషా వీరన్న, కొంగరి రమేష్ , మిట్ట గడుపుల రమేష్ , మహేష్ బొల్లోజు వెంకన్న, పోతుల శేఖర్,అల్లరి ఎల్లయ్య , కొంగర నవీన్ , ఎండి రఫీ, రవి ,ఎనమాల మహేష్,గుండెల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## భారిగా ఎండు గంజాయి పట్టివేత




డోర్నకల్ మే 1: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ ఎస్సై తిరుపతి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పాత పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తూ ఉండగా అతనిని వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా 19.400 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అతడిని విచారించగా తను ఒడిస్సా రాష్ట్రానికి చెందిన బీజయ దిగల్ గా పరిచయం చేసుకున్నారు. ఒక కేజీ గంజాయి 400 కోనుగోలు చేసి 20000 కి అమ్ముతున్నట్లు తెలిపారు.తను ఒరిస్సా నుంచి కోణార్క్ ట్రైన్ లో డోర్నకల్ వచ్చినట్లు తెలిపారు.విచారణ లో నిజ నిజయలు తెలియాల్సి ఉందని డోర్నకల్ సిఐ ఉపేందర్ రావు తెలిపారు



## పర్వతగిరి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఆక రమేష్ బాధ్యతల స్వీకరణ

పర్వతగిరి (మే 1)సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా రెండవసారి పాక రమేష్ బాబు బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి మన బాధ్యతలు భాగంగా విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించి ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేస్తానని అన్నారు. పర్వతగిరి మండలంలోని మేధావులు తల్లిదండ్రుల సలహాలను పాటిస్తూ పాఠశాలకు పూర్వవైభం తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు ఆ తదుపరి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ బోట్ల గీత తదితరులు విద్యార్థులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాక రమేష్ ను అభినందించారు.

### ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వడ్లకొండలో

## ఘనంగా మేడే దినోత్సవం



పర్వతగిరి ( మే 1)సూర్య న్యూస్: పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో. మేడే.138 వ. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండ లం మాజీ ఎంపీపీ వల్లందాస్ రంగయ్య ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి. వల్లందాసు కుమార్ మాట్లాడుతూ. కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ పరిశ్రమలైన రైల్వే బ్యాంకు ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్ బొగ్గు గన్నులను ప్రైవేట్ కరిస్తుంది. దేశ సంపదను వ్యవసాయ రంగాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి మూడు రైతు వ్యతిరేక చట్టాలను నిరంకుశంగా మోడీ ప్రభుత్వం తీసుకువచ్చింది.ఈ చట్టాలను రద్దు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్న రైతన్న ఉద్యమాన్ని నిరంకుశంగా ఆణి చివేసిన రైతులు పోరాడి విజయం సాధించుకున్నారు కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్ విభజించి యజమానులకు అనుకూలంగా పార్లమెంటులో చట్టం తెచ్చిన మోడీ ప్రభుత్వాన్ని మేడే స్ఫూర్తితో కార్మికులు కర్షకులు రైతులు శ్రమజీవులు పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపవలసిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ సంఘం గ్రామ అధ్యక్షుడు వల్లందాసు రామచందర్ ఉపాధ్యక్షులు చెన్నూరి వెంకటేశ్వర్లు కార్యదర్శి లు రాసూరి రాజు వల్లందాసు రవి( మిల్లు) దాడి సదానందం దాడి కుమారస్వామి ఎన్ రవి అమ్మడాగాని వీరస్వామి సుధాకర్ ఎన్ ఎల్లయ్య కుమార స్వామి వి సాయిలు వి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా మే డే



భూపాలపల్లి రూరల్ మే 1 మేజర్ న్యూస్ సూర్య: మే డే సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మే డే ఘనంగా నిర్వహించారు.ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి.సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయం వద్ద ఉన్న జెండాను కామ్రేడ్ వి రాజయ్య పరిష్కరించవగా. వీరాచారి స్థూపం వద్ద జెండాను మేకల మహేందరూ ఆవిష్కరించారు. కార్ల మారక్స్ కాలనీ జెండాను శేఖర్ ఆవిష్కరించారని, మల్లు స్వరాజ్యం స్మారక భవన్ వద్ద జెండాను వీ లక్ష్మి ఆవిష్కరించాలని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ, పది సంవత్సరాల మోడీ పాలనలో కార్మికులకు, ప్రజలకు తీరని అన్యాయం జరిగింది. మే 13 తారీకున జరిగే సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికల్లో మోడీని గద్ద దించాలని పిలుపునిచ్చారు. మోడీ 10 ఏళ్ల పాలనలో 49 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా విభజించి కార్మిక వర్గానికి వ్యతిరేకంగా పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాలను చేయటం అన్యాయమని అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల్ని ప్రైవేటుపరం చేసి, 24 జాతీయ బ్యాంకులను 12 బ్యాంకులుగా కుదిరించాడని ఆరంభించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలన్న మోడీ ఈ 10 సంవత్సరాల కాలంలో 10 కోట్ల ఉద్యోగాలకు బదులు ఒక్క ఉద్యోగం కూడా యువతకు ఇవే లేదని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి, పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యవసర సరుకుల ధరల్ని విపరీతంగా పెంచాడని ఆరోపించారు . జీరో అకౌంట్ లో 15 లక్షలు ఇస్తామని మాట చెప్పాడని సిబిఐ,ఈడి,ఐటి లను ఉపయోగించి ప్రశ్నించే గొంతులను నొక్కాడని అన్నారు.గవర్నర్ల వ్యవస్థను ఉపయోగించి ప్రతిపక్ష ప్రభుత్వాలను లొంగదీసుకున్నాడని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి దాని స్థానంలో మనధర్మ శాస్త్రాన్ని పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రైతులు కూలీలు కార్మికులు మహిళలు మోడీ పాలనలో అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆరనిచ్చారు. మోడీని గద్దతించడం తప్ప మరో మార్గం లేదని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని మేడే స్ఫూర్తితో ప్రజలంతా

# హక్కుల రక్షణ కోసం

# కార్మిక రంగం సంఘటితమవ్వాలి



## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

కురవి మే 1 మేజర్ న్యూస్ (సూర్య): పాలకవర్గ కార్పొరేట్ అనుకూల విధానాలతో శ్రమజీవుల హక్కులను కాలరాస్తున్న తరుణంలో కార్మిక రంగం సంఘటితంగా హక్కుల రక్షణ కోసం ఉద్యమించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కురవి మండల కేంద్రము లో సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మిక శ్రేణులు ర్యాలీ గా వచ్చారు.సిపిఐ నియోజకవర్గ కార్యాలయంలో నల్లు సుధాకర్ రెడ్డి అరుణ ప్రతాకాన్ని ఎగురవేశారు. అనంతరం నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాల వలన శ్రామికులు ఎన్నో ఏళ్లుగా ఉద్యమించి సాధించుకున్న జీవోలను రద్దు చేయడం జరిగిందని అన్నారు. రాబోయే రోజులలో పనికి తగ్గ వేతనాలను రద్దు చేసే ఆలోచనలో ఉన్న కేంద్ర ప్రభుత్వానికి కార్మికులు సంఘటితంగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కరణం రాజన్న బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు దడిగల నరసయ్య ఆయా సెంటర్లలో అరుణ పతాకాలను ఎగరవేశారు.సిపిఐ ఏఐటియుసి




నాయకులు బుర్ర సమ్మయ్య బుడమ వెంకన్న కన్న వెంకన్న రవి దూది కట్ల నాగేశ్వరరావు కొనతం మహేష్ గురువయ్య కందుల యాకయ్య కరణం సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కార్మికవర్గ ద్రోహి మోడీని ఓడించండి

### సీపీఎం ములుగు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గ్యానంవాసు



వెంకటాపురం నూగూరు మే 1 మేజర్ న్యూస్ సూర్య : మేడే స్ఫూర్తితో కార్మిక వర్గ ద్రోహి మోడీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ఓడించాలని సీపీఎం ములుగు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గ్యానంవాసు పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా బుధవారం సీపీఎం మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను ఆధ్వర్యంలోని వేప చెట్టు సెంటర్లోలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను నేడు కేంద్రంలో అధికారం లో ఉన్న మోడీ ప్రభుత్వం కలరస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు చిట్టెం ఆదినారాయణ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కట్ల నరసింహాచారి సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### అథ్లెటిక్స్ వేసవి శిక్షణా శిబిరాన్ని

## సద్వినియోగం చేసుకోవాలి

### కోచ్ కరణం సింధువర్మ



కురవి మే 1 మేజర్ న్యూస్ (సూర్య):వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోచ్ సింధువర్మ అన్నారు.బుధవారం కురవి మండల కేంద్రము లో అథ్లెటిక్స్ వేసవి శిక్షణా శిబిరాన్ని కోచ్ కరణం సింధువర్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా సింధువర్మ మాట్లాడుతూ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ వారి ఆధ్వర్యంలో వివిధ జిల్లాలలో వేసవి క్రీడా శిక్షణా శిబిరాల ఏర్పాటు చేశారని తెలిపారు.మహబూబాబాద్ జిల్లాకు 10 క్రీడా శిక్షణా శిబిరాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కురవి లో అథ్లెటిక్స్ శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని కోచ్ కరణం సిందువర్మ తెలిపారు.. ఈ శిక్షణా శిబిరం లో అథ్లెటిక్స్ లో మెలకువలతో పాటు స్పోర్ట్స్ స్కూల్స్ కీ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది ఈ శిక్షణ శిబిరం మే 1 నుంచి 30 వరకు నెల రోజుల పాటు జరుగుతుంది అని కోచ్ తెలిపారు ఆసక్తి గల క్రీడాకారులు 9160253548 చరవాణిలో సంప్రదించి నమోదు చేసుకుని ఈ వేసవి క్రీడా శిక్షణా శిబిరాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు .

## సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



బచ్చన్నపేట మే -1(మేజర్ న్యూస్ సూర్య): సిపిఎం పార్టీ, సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఘనంగా మేడే ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడారు.138 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో కార్మికులు ఎనిమిది గంటల పని దినాల కోసం పెద్ద ఎత్తున పోరాట ఫలితంగా కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని కొన్నిహక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి కార్మికుల,కర్షకుల హక్కులను కాలరస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలపై విపరీతమైన ధరల బారాలు మోపుతూ ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని ఆరోపించారు. కార్మికుల పొట్టగొట్టే కార్మిక చట్టాలను అలాగే రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చిందన్నారు. అటువంటి బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్నటువంటి చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు భవిష్యత్తులో మే డే స్ఫూర్తితో పెద్ద ఎత్తున పోరాటాలలోకి వచ్చి తన హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అన్న పోయిన రాజు సిపిఎం పార్టీ మండల నాయకులు, బైరగోని బలరాముడు రావుల రవీందర్ రెడ్డి మిన్నలాపురం ఎల్లయ్య రామగళ్ళ అశోక్ అన్న బోయిన శ్రీనివాస్ తాడూరి వెంకటమ్మ శాఖా కార్యదర్శులు బోధ సుధాకర్ జైర్పోతుల రవి తాడేం రాములు బుర్రి సుధాకర్ మహంకాళి జనార్ధన్ బోడపట్ల బాలరాజు అమాలి కార్మికులు భావనల పెళ్లి పెంటయ్య సిద్ధిరాములు ఎలా కొమురయ్య గిరి ఎర్ర కనకయ్య గ్రామపంచాయతీ కార్మికులు కృష్ణ లక్ష్మి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం కావ్య గెలుపు కోసం కృషి చేయాలి



పర్వతగిరి( మే 1 ) సూర్య న్యూస్ : పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడునరుకు రవీందర్ బుధవారం పత్రిక ముఖంగా మాట్లాడుతూ నేడు అనగా (గురువారం )రోజున పర్వతగిరి జె ఆర్ ఆర్ గార్డెన్లో నిర్వసించు మీటింగ్ కు దిగ్విజయం చేయాలని అన్నారు.కాంగ్రెస్ నాయకులుభారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సభకు మన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మరియు మన పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య హాజరుకానున్నారు జిల్లా ముఖ్య నాయకులుముఖ్యఅతిథిగా పాల్గొంటారని అన్నారు కడియం కావ్య గెలుపు కోసం కార్యకర్తలను ఉద్దేశించి దళిత మాల మాదిగ అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని అన్నారు ఇందిరమ్మ రాజ్యం లోపంచరాయి భూములు ఇల్లు కట్టించి ఇచ్చారు జలయజ్ఞం ద్వారా పంట పొలాలకు కాలువల ద్వారా నీరు అందించారుపేదలకు దళితులకు పిల్లలకు స్కాలర్షిప్ మరియు అనేక సంస్కరణ లు అనేకపథకం ప్రవేశపెట్టి వాళ్ల దళితజీవితంలో వెలుగు నింపినారు.అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినారు దళితులు అత్యధికంగా మీటింగ్ కు తరలివచ్చి పాల్గొనాలి కడియం కావ్య గెలుపు కు కృషి చేయాలన్నారు. మరో పార్టీ మతం పేరుతో బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజును దగ్గరనే ఉన్నాయి 400 సీట్లు వస్తే బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేస్తాను ప్రమాదం ఉందనిఅంటూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని భారీ మెజారిటీతో గెలిపించి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం. బిజెపి బీఆర్ఎస్ రెండు పార్టీలకు చెంప దెబ్బ తగిలినట్టుగా తీర్పును ఇవ్వాలిదళిత అన్ని వర్గాల వారుఓట్లతో బుద్ధి చెప్పాలని దళిత మాల మాదిగ ఉప కులాలకు పిలుపునిచ్చాడు.

## ఘనంగా కార్మికుల దినోత్సవం



నర్సింహుల పేట మే 1 సూర్య మేజర్ న్యూస్. ఘనంగా కార్మికుల దినోత్సవం. మేడే స్ఫూర్తితో శ్రమ దోపిడి పై ఉద్యమించాలి. బుధవారం మండల కేంద్రంలోని సిఐటియు మండల అధ్యక్షులు సూరాబోయిన మల్లేశం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చౌరస్తా వద్ద ఘనంగా సిఐటియు కార్మికులు జెండా ఎగర వేశారు. అనంతరం వీధివీధిన తిరిగి మే డే.. వర్ధిల్లాలి.. ప్రపంచ కార్మికుల ఐక్యత... జిందాబాద్ అంటూ నినాధలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గునిగంటి మోహన్, సిటిఐయు కార్యకర్తలు, అంగన్వాడి వర్కర్ల మండల అధ్యక్షులు సమ్మట లలిత.. గ్రామ భవన నిర్మాణ కార్మికులు, గీతా కార్మికులు అంగన్వాడి ఆయాలు. గ్రామ కర్ష కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపికి నమ్మి ఓటేస్తే ఆగమే

### కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచింది

### ప్రజలకు అండగా ఉండేది

### బి.ఆర్.ఎస్ పార్టీ మాత్రమే

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



గీసుగొండ మే 1 మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్,బిజెపి రెండు పార్టీలు ఒకటేనని, ఆ పార్టీల మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని, పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలను కోరారు.మంగళవారం గీసుగొండ మండలం మరియు ఎగిఇ 15 వ డివిజన్ పరిధిలోని కొమ్మాల, సూర్యతండా, విశ్వనాథపురం, నందనాయక్ తండా,దస్రుతండా, మచ్చాపూర్, అర్జ్యాతండా, అనంతారం ,ఏలుకుర్తి, ఆరెపల్లి, బొడ్డుచింతలపల్లి ,మొగిలిచెర్ల, రెడ్డిపాలెం, పోతరాజుపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజాపాలనను విస్మరించిన కాంగ్రెస్ కు పార్లమెంట్ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకొని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి యొక్క అభివృద్ధికి కృషి చేసిందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను నట్టేట ముంచిందని విమర్శించారు. దేవుళ్ళ మీద ప్రమాణాలు చేస్తూ మరో సారి ప్రజలను మోసం చేయడానికి సిఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారు.డిసెంబర్ చివరి వారంలో ఇవ్వాల్సిన రైతుబంధు నిధులే ఇప్పటికీ ఇవ్వలేదు,15 వేల రూపాయల కౌలు రైతులకు ఇస్తానని ఇవ్వలేదు,12000 రైతు కూలీలకు ఇస్తానని ఇవ్వలేదు,4వేల పెన్షన్ అమలు లేదు,వడ్లకు 500 బొనస్ లేదు, మహిళలకు నెల నెలా ఇస్తానన్న 2500 ఆర్థిక సహాయం లేదు, 500 గ్యాస్ సిలెండర్ సబ్సిడీ పూర్తిగా అమలు చేయలేదు,విద్యార్థులకు 5లక్షల భరోసా కార్డులు ఇవ్వలేదు,5లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదు,ఉచిత 200 యూనిట్ల విద్యుత్ పథకం సగం మందికి అమలు కాలేదు ఇలా ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయని కాంగ్రెస్ మళ్ళీ నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కొత్త మండలాలు, నియోజకవర్గాలు, కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకొని ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఇది ఇలా ఉంటే నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఒక్కసారి అయిన కలసి వారికీ మద్దతు తెలిపారా..ఎండిపోయిన పంటలను పరిశీలించారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అన్ని వర్గాలకు అభివృద్ధి చేసారని అన్నారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో కష్టాలు, ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మళ్లీ ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించుకోవాలని ప్రజలకు చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు,మండల అధ్యక్షులు వీరగోని రాజకుమార్,మండల కార్యదర్శి చల్ల వేణుగోపాల్ రెడ్డి,నాయకులు పుండ్రు జైపాల్ రెడ్డి,ముంత రాజయ్య,గుర్రం రఘు,జక్కు మురళి,బోడకుంట్ల ప్రకాష్, డొలే చిన్ని,గొనె మల్లారెడ్డి,కార్పొరేటర్ ఆకులపల్లి మనోహర్,సొసైటీ చైర్మన్ దొంగల రమేష్, పొగుల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మేడే వేడుకలు




పరకాల, మే 01, మేజర్ న్యూస్ : పరకాల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో బుధవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేడే జెండా ను ఏఐటియూసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మల రామ్మూర్తి ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశానికి డివిజన్ అధ్యక్షులు లంక దాసరి అశోక్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ధర్మల రామూర్తి హాజరైన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమేడే ను స్ఫూర్తి గా తీసుకొనిఐ కార్మిక వర్గం ఐక్యంగా ఉంటూ కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాల పై పోరాటానికి సిద్దంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఇల్లందుల రాములు, కోడెపాక ఐలయ్య, కోయిల శంకర్, కోట యాదగిరి, మోరే రవి, బోట్ల యాదగిరి , బోట్ల భద్రయ్య, మడికొండ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

పరకాల, మే 01, మేజర్ న్యూస్ : పరకాల పట్టణంలోని వారాల కాపు మోజారిటి కులస్తులు వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య కు మద్దతు ఇచ్చి కాంగ్రెస్ గుర్తు కు ఓటు వేసి కడియం కావ్యను భారీ మెజార్టి తో గెలిపించాలని పరకాల వారాల కాపు నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పావుశెట్టి వెంకటేశ్వర్లు, కందూరి విద్యాసాగర్‌లు పిలుపు నిచ్చారు. బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆదేశాల మేరకు పరకాల వారాల కాపు మెజారిటీ కులస్తుల ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలోయువజన నాయ కుడు కందుకూరి రాంప్రసాద్, లక్షణస్వామి,మురళీ, సాయి, నరేష్, శివకుమార్, నర్సయ్య, సమ్మయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నాం



జనగామ అర్బన్, మే 01, మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ తీరును హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ , అదనపు ఎన్నికల అధికారులు, ఉన్నతాధికారులు తో కలిసి జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ తీరును వివరిస్తూజిల్లాలో 3 అసెంబ్లీ నియోజక వర్గం లు ఉన్నాయని, జనగామ యాదాద్రి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోను, పాలకుర్తి, ఘన్పూర్ స్టేషన్ లు వరంగల్ -15 ఎస్సి పార్లమెంట్ నియోజక వర్గం లలో ఉన్నాయన్నారు.ఓటర్ సమాచార స్లిప్ లను బి.ఎల్.ఓ.లతో ఇంటింటికి తిరిగి ప్రతి ఓటరుకు అంద జేస్తున్నామన్నారు.పోలింగ్ అధికారులకు ఎన్నికల పోలింగ్ పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ర్యాన్డమైజేషన్ ప్రక్రియను వివరించారు.చెక్ పోస్ట్ లవద్ద నిఘా పెంచామని, ఫ్లైయింగ్ స్క్వాడ్, ఎస్.ఎస్.టి., వి.ఎస్.టి. టీములు సమర్ధవంతంగా పనిచేస్తున్నాయని, సి-విజిల్, 1950 కాల్ సెంటర్ ద్వారా కంట్రోల్ రూమ్ కు వస్తున్న ఫిర్యాదులు నమోదు చేస్తూ పరిష్కరిస్తున్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్ స్వీకరణకు నియోజక వర్గ పరిధిలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.హోమ్ వోటింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలలో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటుహక్కు నమోదు చేసుకున్న వారికి ఓటరు గుర్తింపు కార్డులను అందజేస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిబంధనల ప్రకారం చేపడుతున్న ఏర్పాట్లతో పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా త్రాగునీటి ఏర్పాట్లు, వైద్య శిబిరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, ఆర్డీఓ లు కొమరయ్యా, వెంకన్న, జడ్పి సి.ఈ.ఓ. అనిల్ కుమార్, ఎం.సి.సి. నోడల్ అధికారి నరేంద్ర, ఎం.సి.ఎం.సి. నోడల్ అధికారి శ్రీనివాసరావు, స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మే డే ఉత్సవాలు

## మేడే స్ఫూర్తితో మోడీని గద్దెదించుతాం

## సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారని

మహబూబాబాద్, రూరల్, మే1,మేజర్ న్యూస్ (సూర్య): ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా నేడు సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఎర్రజెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి ఆవిష్కరించారు అనంతరం సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో సభ నిర్వహించారు ఈ సభ కు రేషపల్లీ నవీన్ అధ్యక్షత వహించారు ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి మాట్లాడుతూ దేశంలో కార్మిక పోరాటాలు వల్లనే కార్మికుల హక్కులు సాధించబడుతున్నాయన్నారు.మోడీ ప్రభుత్వం లో పదేళ్ల కాలంలో కార్మికులు






ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ప్రభుత్వ రంగ సంస్థల ను అమ్ముతూ కార్మికులను ఏస్థితిలో మోడీ ప్రభుత్వం ఉంచిందో అన్నారు మే డే స్ఫూర్తితో ఈ దేశంలో ఉన్న కార్మికులంతా ఒక్కటై మోడీని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారని పిలుపునిచ్చారు. కార్మికుల శ్రమను మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు కార్మికులను శ్రమ దోపిడీ చేసి ఆదాని ,అంబానీలకు లక్షల కోట్ల రూపాయలు అప్పజెప్పుతోందన్నారు కార్మికుల ఓటుతో తో మోడీకి వచ్చే ఎన్నికల్లో పోటు తప్పదన్నారు కార్మికులతో పెట్టుకున్న నియంత లను సైతం మట్టిపరిచిన చరిత్ర కార్మికుల దే అన్నారు మోడీ ఎంత అని అన్నారు దేశంలో ప్రజాస్వామ్యం కొనసాగాలంటే బిజెపిని ఓడించాలన్నారు. నల్ల చట్టాలు తీసుకువచ్చి కార్మికులను నరకయాతన పెడుతున్న మోడీ శకం ముగిసింది అన్నారు. తెలంగాణలో ఆర్టీసీ కార్మికులను మోసం చేసిన కేసీఆర్ కు ఈ రాష్ట్రంలో కార్మికులంతా ఏకమై ఏ విధంగా బుద్ధి చెప్పారో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మోడీకి అదే విధంగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి, పెరుగు కుమార్, దేశపల్లి నవీన్ కట్లోజు పాండురంగ చారి, చింతకుంట వెంకన్న మామిళ్ల రామలక్ష్మి తండ సందీప్ వెలుగు శ్రావణ్ మేక వీరన్న భానోతు లింగ్య నాయక్, వంకాయలపాటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



## జెడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి

కురవి మే 1 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కురవి జెడ్పీ టిసి బండి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం కురవి మండలం గుండ్రాతిమడుగు గ్రామంలో డోర్నకల్ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ గారి ఆదేశానుసారంగాజడ్పిటిసి బండి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోరుతూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త సైనికునిలా పనిచేసి బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగిలి హరిప్రసాద్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండి అనిల్ రెడ్డి , సొసైటీ డైరెక్టర్ పత్తి వెంకన్న, మాజీ ఎస్ఎంసి చైర్మన్లు వేల్పుల శంకర్, అజ్మీర దేవేందర్ మాజీ వార్డు సభ్యులు ఈర్లకృష్ణ, మిరియాల రాంబాబు, ఆసోదు రాజు, వెంకట చారి సీనియర్ నాయకులు బండి సత్యనారాయణరెడ్డి, బండి జితేందర్ రెడ్డి,జక్కబిక్షం రాము పాల్గొన్నారు.

## కార్మికులు ఐకమత్యంతో మెలగాలి

## యూనియన్ గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్

కేసముద్రం, మే 1, మేజర్ న్యూస్ (సూర్య): కార్మికులు ఐకమత్యంతో కలిసిమెలిసి ఉండాలని మిడ్వెస్ట్ గ్రానైట్స్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ అన్నారు.మండలంలోని అర్పనపల్లి గ్రామంలోని మిడ్ వెస్ట్ గ్రానైట్స్ కార్మికులు బుధవారం మే డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కార్మికుల యూనియన్ అధ్యక్షుడు సింగని రవి జెండావిష్కరణ చేసి,అమరులైన కార్మికులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన యూనియన్ గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ మాట్లాడుతూ.. కార్మికులందరు కలిసిమెలిసి ఉండాలని, క్వారీలో పనిచేసేటపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మాజీ అధ్యక్షులు మోడెం రాజు, కార్మిక నాయకులు మహ్మద్ మదార్, బొమ్మగాని వెంకన్న,జాకీ



లేబర్స్, కట్టర్స్, కార్మికులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులను సత్కరించిన కోడూరు శివకుమార్ గౌడ్

బచ్చన్నపేట మే-1(మేజర్ న్యూస్ సూర్య)మండలలోని కొన్నే గ్రామంలో మేడే సందర్భంగా గ్రామ పారిశుధ్య కార్మికులను కోడూరి శివ కుమార్ ఘనంగా శాలువ కప్పి సత్కరించారు.కార్మికులు ఎంతో కష్ట పడి గ్రామాన్ని చెత్త చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుతున్నారన్నారు.దీనిని దృష్టిలో వుంచుకోని వారిని సత్కరించడం జరిగిందన్నారు.అనంతరం కార్మికులు మరియు గ్రామస్తులు శివకుమార్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సిద్ది రాములు వడ్ల నరసయ్య తేలు శ్రీనివాస్ అంబాల రాములు కురం బాలయ్య వెంకటయ్యచిన్న రామస్వామియాట చంద్రయ్యపిట్టల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీలర్ల సంఘం మండల అధ్యక్షులమృతి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

కురవి మే 1 మేజర్ న్యూస్ (సూర్య): డీలర్ల సంఘం కురవి మండల అధ్యక్షులు పెనుగొండ వీరభద్ర ప్రసాదరావు మంగళ వారం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ వెంట బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు అయిలి నరహరి గౌడ్, గుగులోతు నెహ్రూ నాయక్ ,గుండెబోయిన సూరయ్య,బాదెనాగన్న అల్లూరి కిషోర్ వర్మ , మాజీ సర్పంచ్ బోడ శ్రీను, వినోద్ కిషన్ నాయక్ తిర్లాపురం మాజీ ఉప సర్పంచ్ లు కళ్లెపు శ్రీనివాస్ గౌడ్ సుధాకర్ గౌడ్ తదితరులున్నారు.



## మల్లెపూల అలంకరణలో శ్రీ సిద్దేశ్వరుడు



చెన్నారావుపేట మే 1 (సూర్య మేజర్ న్యూస్): మల్లెపూల అలంకరణలో శ్రీ సిద్దేశ్వరుడు భక్తులకు దర్శనమిచ్చాడు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో శ్రీ సిద్దేశ్వరుడిని ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రి లు మల్లెపూలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక అభిషేక పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ సిద్దేశ్వరుడికి మొక్కులు చెల్లించుకున్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

### అల్లం బాలకిశోర్ రెడ్డి , ఉబుంటు సంస్థ చేయూత



గీసుగొండ మే1:మేజర్ న్యూస్ సూర్య : మండలం లోని ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం మారుపాక రాణి గతకొన్నేళ్ళుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించింది. మృతురాలికి తండ్రి లేరు తల్లి ఉన్న మానసిక వికలాంగురాలు, వీరి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న ప్రజా సేవకులు, కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి తక్షణమే అంత్యక్రియల కోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.అలాగే ఉబుంటు టీం స్వచ్ఛంద సంస్థ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

## భవన నిర్మాణ కార్మికుని కుటుంబానికి స్వయంకృషి చేయూత



కాటారం ,మే 01, మేజర్ సూర్య న్యూస్: మే డే రోజు పురస్కరించుకొని నిరుపేద భవన నిర్మాణ కార్మికుని కుటుంబానికి స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ చేయూతనిచ్చింది. బుధవారం మండల కేంద్రలోని ఎర్రగుంటపల్లె ( గారెపల్లి ) గ్రామానికి చెందిన గోనె రాజన్న ఇటీవల మృతి చెందారు. కార్మిక దినాన్ని పురస్కరించుకొని స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు బియ్యం, వంటనూనె, పప్పులు, ఇంట్లోకి కావాల్సిన ఫ్యాన్, కుర్చీలు అందజేశారు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తూ అనారోగ్య కారణంగా కొన్ని రోజుల క్రితం చనిపోయిన గోనె రాజన్నకు భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. వాళ్ల ఆర్థిక పరిస్థితి తెలుసుకొని వారికి తమ వంతు సహాయం అందించారు అలాగే మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కొట్టే సతీష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మరియు ఎర్రగుంట పల్లి వాసులు పాల్గొనడం జరిగింది.

# మద్యం షాపులా... మజాకా

### రోడ్డు పైన పార్కింగ్... ట్రాఫిక్ కు అంతరాయం

### పక్కపక్కనే పర్మిట్ రూములు

### చోద్యం చూస్తున్న పోలీస్, ఎక్సైజ్ అధికారులు

### చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్



కాటారం, మే 01, మేజర్ సూర్య న్యూస్:మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మద్యం షాపులు భలే మజాక్ చేస్తున్నాయి. నిబంధనలు తుంగలో తొక్కి రోడ్డు వెంట ఏర్పాటు చేయడంతో దారి వెంటే వెళ్లే ప్రజలు, ముఖ్యంగా మహిళలు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదు. ఇటీవల మద్యం ప్రియుల సంఖ్య భారీగా పెరగడంతో వారు వినియోగించే వాహనాలను రోడ్డుపై నిలిపి మద్యం సేవించడానికి వెళ్తున్న క్రమంలో వచ్చి పోయే వాహనాలకు, ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతుంది. రోడ్డుమీద వాహనంపై వెళ్లే వారికి వాహనాలు నిలిపిన వారికి కారణం లేకుండా ఫోటోలు కొట్టి ఫైన్ విధించే పోలీసులకు వైన్ షాపుల ఎదుట రోడ్డు మీద నిలిపే వాహనాలు మాత్రం




కనబడటం లేదు. వైన్ షాప్ ల యజమాన్యాలు ప్రభుత్వ పర్మిట్ రూమ్ లను కూడా రోడ్డు ముందు, వైన్ షాప్ పక్కన ఏర్పాటు చేసుకోవడం వల్ల గంటల తరబడి మద్యం తాగుతూ గర్షణలు పెట్టుకోవడం, దారి వెంట వెళ్లే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వలన మహిళలు ఆ రోడ్డు వెంట వెళ్లాలంటే భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని ఇబ్బందులు ఏర్పడుతున్న పోలీస్, ఎక్సైజ్ అధికారులు పట్టి పట్టనట్టుగా వదిలేస్తున్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖ అధికారులు దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బెల్ట్ షాపులకు తరులుతున్న మద్యం

మండలంలోని వివిధ గ్రామాలలో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్ షాపులకు పెద్ద ఎత్తున మద్యం బాటిల్లను విక్రయిస్తున్నారు. బెల్ట్ షాపుల నిర్వాహకులు వైన్స్ షాప్ తియ్యక ముందే లైన్లో నిలబడి వారికి అవసరమైన మద్యం ను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. వైన్ షాప్ నుండి బెల్ట్ షాపులకు పెద్ద మొత్తంలో సరుకు అమ్ముతుండటంతో మద్యం షాపుల్లో తాగడానికి వచ్చేవారికి కావాల్సిన బ్రాండ్లు అందుబాటులో ఉండటం లేదు. ఈ విషయంలో ఎక్సైజ్ శాఖ దృష్టి సారించి బెల్ట్ షాపులకు మద్యం త్వరలకుండ చూడాలని పలువురు కోరుతున్నారు.

## కడియం శ్రీహరి కి కూతురు కావ్యకు తగిన గుణపాఠం చెప్పాలి

గణపురం మే 01 మేజర్ న్యూస్ సూర్య: జాతి పేరుతో రిజర్వేషన్ పొంది ఈ జాతి లో ఉన్న నాయకులను ఎదగనీయకుండా చేసి వారి భవిష్యత్తును సర్వనాశనం చేసిన కడియం శ్రీహరి అతని కూతురు కడియం కావ్య కు వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ నాయకులు వేల్పుల సూరన్న అంబాల చంద్రమౌళి గాజుల బిక్షపతి బొల్లి బాబు లు విజ్ఞప్తి చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో మన వాడలకు రాకుండా అడ్డుకుంటామని మన జాతుల ఆత్మగౌరాన్ని కాపాడుకుందామని సామాజిక న్యాయం పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్ కుట్ర బుద్ధిని ఎండగడదామని పిలుపునిచ్చారు ఈ ఎన్నికల్లో మాదిగలను రాజకీయంగా బలి తీసుకొని ఎంపీ టికెట్ తెచ్చుకున్న మహమ్మద్ కావ్య నజీరుద్దీన్ ను ఓడించి కడియం శ్రీహరికి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదామని ముమ్మరంగా ప్రచారం చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ అంతడుపుల సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ ఇంజపెల్లి రవికుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి

గూడూరు మే 1 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి అన్నారు. మంత్రివర్యులు తుమ్మలనాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ పార్లమెంటు అబ్జర్వ్ వై మాజీ ఎమ్మెల్సీ కపిల్ వై దిలీప్ కుమార్ ల ఆదేశాల మేరకు పార్లమెంటు అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించడానికి బుధవారం గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటా ప్రచారం నిర్వహించి టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ నుండి '200 కుటుంబాలు ఏపూరి రవీందర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా మహిళ అధ్యక్షురాలు నూనావత్ రాధా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి సొసైటీ చైర్మన్ చల్ల లింగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నువ్వు భారీ మెజార్టీతో గెలిపించాలని గత ప్రభుత్వాలు 10 సంవత్సరాలలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందే తప్ప ఏమీ అభివృద్ధి చేయలేదని కాంగ్రెస్ పథకాలకు ఆకర్షించబడి ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకుపాషా పెసర శివ నూకల శీను, ఒగ్గుల విజయ్,తోటకూరి మహేందర్, ముద్దు సాంబయ్య, గొడుగు మునేష్ దానబోయిన సారయ్య, నరసయ్య, రాజు, బుర్ర రమేష్, బండారి యుగంధర్ కుమార్ స్వామి తాళ్ల పెల్లి శ్రావణ్ పిట్టల కర్ణాకర్ భాష పోయిన రవి గిరిశెట్టి ఎల్లయ్య యాదగిరి వెంకనలు పాల్గొన్నారు.